సమస్యలు పరిష్కరించాలని..

- నమ్మె బాటపట్టిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు
- మండల కేంద్రాల్లో దీక్షలు


దుగ్గొండి: దీక్షలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

ఖానాపురం: మండల వ్యాప్తంగా పని చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమను రెగ్యులరైజ్ చేయడంతోపాటు, తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నుంచి సమ్మె చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నల్లబాడ్జీలు, ప్లకార్డులతో ఆందోళన నిర్వహించారు. జేపీఎస్‌ల సమ్మెకు ఎంపీడీఓ సుమణవాణి, ఏపీఓ సునీత, సంఘీభావం తెలిపారు. రాంబాబు, సుధాకర్, యుగేందర్, దేవేందర్, హుస్సేన్, వరుణ్, బాలు, సోనీ, ఉష, అబేద పాల్గొన్నారు.

దీక్ష ప్రారంభం

దుగ్గొండి: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం దీక్ష ప్రారంభించారు. ఉద్యోగ జీవితం ప్రారంభించి, నాలుగేళ్లు అయినా పర్మినెంట్ చేయలేదన్నారు. వాణి, శివ, వినోద్, కవిత, రాజు, ఆనంద్, అశోక్, నరేష్, రఘుపతి, దీలిప్, శ్రీకాంత్, హమీద్, పృథ్వీ, రజిని, యాస్మిన్, శ్రవంతి, రజియా పాల్గొన్నారు.

నిరవధిక సమ్మె

రాయపర్తి: నోటిఫికేషన్‌లో ఇచ్చిన విధంగా తమను గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా రెగ్యులరైజ్ చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు వడ్డెపల్లి రాజు, ఉపాధ్యక్షుడు అజిత్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో క్రమబద్ధీకరణ సాధనకై సమ్మె చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె నోటీసును అందించినట్లు తెలిపారు. వెంకటేష్, మహేందర్, రాకేష్, సంతోష్, లక్ష్మీదేవి, రోజా, అస్మా, రాధిక, అంబేడ్కర్, తిరుపతి, పూర్ణచందర్, పవన్‌సాగర్, రాజశేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


రాయపర్తిలో..

మహిళలు స్వయం ఉపాధిని ఎంచుకోవాలి


మహిళకు సర్టిఫికెట్స్ అందజేస్తున్న రజని

నర్సంపేట: మహిళలు స్వయం ఉపాధిని ఎంచుకొని ఆర్థిక సాధికారత సాధించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని 2వ వార్డు కమలాపురంలో ఛాయా సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సహకారంతో ఉచిత మగ్గం శిక్షణ నేర్చుకున్న మహిళలకు శుక్రవారం సర్టిఫికెట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛాయా సోషల్ సర్వీస్ సొసైటీ కార్యదర్శి కోట డేవిడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్‌పర్సన్ గుంటి రజని మాట్లాడారు. మహిళలకు మగ్గం శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం మగ్గం వర్క్ డిమాండ్ ఉన్న రంగం అని, నేర్చుకుని వదిలేయకుండా స్వయంగా వ్యాపార మార్గాలను ఎంచుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జుర్రు రాజు, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ కో ఆర్డినేటర్ బత్తుల కరుణ, ప్రాజెక్టు ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, సీఏ రజిత, జుర్రు కోకిల, స్వయంకృషి సంస్థ కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, సలేంద్ర సంధ్య, సలేంద్ర సంధ్యారాణి, మానస, కవిత, మౌనిక, మండల కవిత, దీప, సలేంద్ర మౌనిక, ఇన్‌స్ట్రక్టర్ నాడెం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరం

ఖానాపురం: నర్సంపేట పట్టణంలోని మినీ స్టేడియంలో వేసవి క్రీడా శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ బాధ్యులు రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో, రెజ్లింగ్, అథ్లెటిక్స్ క్రీడలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మే 1 నుంచి 31 వరకు ప్రతీ రోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు నిష్ణాతులైన కోచ్‌లతో శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. శిక్షణలో పాల్గొనే వారికి ఉచితంగా దుస్తువులు సైతం అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 96666 23438 ద్వారా సంప్రదించాలని సూచించారు.

క్లుప్తంగా

విరాళం అందజేత



ఖానాపురం: మండలంలోని ధర్మరావుపేటలో శివాలయం, రామాలయం నిర్మాణాలకు కావాల్సిన నిధుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం భాగంగా కల్లెడకు చెందిన భుజంగరావు దంపతులు రూ.51,116, అశోక్‌నగర్‌కు చెందిన కోటేశ్వర్‌రావు రూ.10,116, ధర్మరావుపేటకు చెందిన రామరాజు దంపతులు రూ.20,116 ఆలయ నిర్మాణ కమిటీకి అందజేసారు.

మైక్ సెట్ బహూకరణ

చెన్నారావుపేట: మండలంలోని శంకరం తండాకు చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు భూక్య లింగం నాయక్ కొనుగోలు చేసిన మైక్ సెట్‌ను శుక్రవారం జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న స్వాములకు బహూకరించారు. రూ.12వేల విలువచేసే మైక్ సెట్‌ను బహూకరించిన లింగం నాయక్‌ను అభినందించారు. కార్యక్రమంలో స్వాములు బానోతు సందీప్, హలావత్ రమేష్, జరుపుల అనిల్, హచ్చాలు, రజన్, బాలు, భిక్షం, చంద, నరేష్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చెన్నారావుపేట: మండలంలోని చెన్నారావుపేట, మగ్దుంపురం ఫీడర్‌ల పరిధిలో నేడు శనివారం, రేపు(ఆదివారం) విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ జోగానంద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రోడ్డు కిరువైపులా ఉన్న చెట్లను తొలగిస్తున్నందున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

చేయూత

రాయపర్తి: మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన చిత్తలూరి వెంకన్న ఇటీవల మృతిచెందగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెదగాని సోమయ్యగౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీల బియ్యం అందించారు. కార్యక్రమంలో పరుపాటి రామ్మోహన్‌రెడ్డి, భిక్షంనాయక్, నాగయ్య, యాకయ్య, వెంకటేష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. పెర్కవేడు గ్రామానికి చెందిన తాటికాయల రమ మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం అంబేడ్కర్ సంఘం నాయకులు పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. సంఘం నాయకులు వేల్పుల యాకయ్య, గారె కిరణ్, గారె ఉపేందర్, కరుణాకర్, రాజు, శ్రీనివాస్, మహేందర్, బిర్రు అంజి, ఆశీర్వాదం పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

వరంగల్(పర్వతగిరి): గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ చింతపట్ల మాలతి అన్నారు. మండల కేంద్రంలోని బుడగజంగాల కాలనీలో శుక్రవారం డ్రై డే నిర్వహించారు. ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, రఘు, రమ, ప్రశాంతి, శోభ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

నర్సంపేట: తాటి చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని గౌడ జనహక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట డివిజన్‌లోని దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో ఈనెల 26న ఎలకంటి శ్రీనివాస్ వ్యవసాయ భూమిలో ఆబ్కారీశాఖ, స్థానిక గౌడ సంఘానికి సమాచారం, అనుమతి లేకుండా దొనపాటి సాంబారెడ్డి, దండెం అనిల్‌లు ఆరు తాటిచెట్లను నరికి వేశారన్నారు. గతంలో మగ్దుంపురం, ముచ్చింపుల, పెద్దమ్మగడ్డ, మహ్మదాపురం గ్రామాల్లో ఇదే విధంగా రోడ్లు వెడల్పు, రియల్ ఎస్టేట్ పేరుతో తాటి, ఈత చెట్లను నరివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులు తాటి చెట్లు నరికిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మోకుదెబ్బ నాయకులు గంప రాజేశ్వర్, మాచర్ల ఐలుమల్లు, రామగోని సుధాకర్, గోపగాని వెంకన్న, శీలం వీరన్న, మద్దెల సాంబయ్య, దొంతి సంతోష్, జూలూరి హరిప్రసాద్, కందుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'బలగం సినిమాతో విలువలకు గుర్తింపు'

నెక్కొండ: తెలంగాణ యాస, కుటుంబ కథ నేపథ్యంలో తెరకెక్కిన బలగం సినిమాతో విలువలకు గుర్తింపు వచ్చిందని పలువురు అన్నారు. నెక్కొండలోని బొడ్రాయి సెంటర్‌లో గురువారం రాత్రి కొందరు యువకులు సొంత ఖర్చులతో బలగం సినిమాను ప్రదర్శించారు. ఆదరణ పొందిన బలగం సినిమా ప్రదర్శనకు ఇంటిల్లిపాది కలిసి వచ్చారు. బలగం సినిమా ప్రేక్షకులను భావోద్వేగాలకు గురి చేసింది. నిర్వాహకులు సుదనపు సారయ్య, లెంకలపెల్లి కుమారస్వామి, రాపాక విజేందర్, గంధ్రకోటి దిలీప్, రేగుల అశోక్, రాపాక వీరన్న, కొట్టం దేవేందర్, బాల్నె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా అంగన్‌వాడీ గ్రాడ్యుయేషన్ డే


అంగన్‌వాడీ చిన్నారులతో ఝాన్సీరాణి

నల్లబెల్లి: మండల కేంద్రంలోని అంగన్ వాడీలో శుక్రవారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులు సందడి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలో అంగన్ వాడీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అంగన్‌వాడీ చిన్నారులు పాటలు పాడారు. కథలు చెప్పారు. వారు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఝాన్సీరాణి మాట్లాడుతూ అర్హులైన వారు మిషన్ వాత్సల్య పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ప్రొగ్రెస్ కార్డులను అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, సునిత, సువర్ణ, భాగ్యలక్ష్మి, నిర్మల, అస్మత్, ఆయాలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి


మాట్లాడుతున్న రాజుయాదవ్

నర్సంపేట: గొల్ల, కురుమలు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని గొల్లకురుమ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మొదటి విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో అప్పటి అధికారులు, సంఘం పెద్దల అవగాహన లోపంతో మహిళలకు సభ్యత్వం ఇవ్వకపోవడంతో వారు బీసీ కార్పొరేషన్ లోన్, గొర్రెలు పొందలేకపోయారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో యాదవులకు రెండు ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్‌యాదవ్, నరేష్‌యాదవ్, కాలే రాజు, మద్దెల శ్యామ్‌యాదవ్, వంగపండ్ల రాజుయాదవ్, సాంబరాజుయాదవ్ పాల్గొన్నారు.

కార్మికవర్గ సంక్షేమానికి ఏఐటీయూసీ కృషి


సమావేశంలో మాట్లాడుతున్న చెన్నకేశవులు

నర్సంపేట: కార్మిక, కర్షక లోకంతో మమేకమై 137సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు నిర్వహించి కార్మిక సంక్షేమానికి పాటు పడిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గోవర్ధనాచారి అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చెన్నకేశవులు మాట్లాడుతూ.. మేడేను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 44చట్టాలను నాలుగు కోడ్‌లు విభజించి పెట్టుబడిదారీ వ్యవస్థలకు అనుకూలంగా చట్టాలను సవరిస్తూ కార్మికుల శ్రమను దోపిడీకి గురి చేస్తుందన్నారు. మియాపురం గోవర్ధన్, రాస లక్ష్మయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ గ్రామ కమిటీల ఎన్నిక


కమిటీలను ప్రకటిస్తున్న మహేందర్‌మాదిగ

రాయపర్తి: మండలంలోని తిర్మలాయపల్లిలో ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ కమిటీలను ఎన్నుకున్నట్లు ఎమ్మెస్పీ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్‌మాదిగ తెలిపారు. శుక్రవారం సంబంధిత కమిటీలను ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా వంగాల మైపాల్‌మాదిగ, అధికార ప్రతినిధిగా వశపాక సుభాష్, ప్రధాన కార్యదర్శిగా వశపాక విజయ్, ఎమ్మెస్పీ అధ్యక్షుడిగా వశపాక డీలర్ యాకయ్య, అధికారప్రతినిధిగా వశపాక రాజు, ప్రధానకార్యదర్శిగా వశపాక నర్సయ్య, ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడిగా వశపాక రాజు, అధికార ప్రతినిధిగా వశపాక కార్తిక్, ప్రధానకార్యదర్శిగా వశపాక సునీల్, ముఖ్యసలహాదరులుగా వశపాక కుమారస్వామి, వశపాక మారయ్య, వశపాక మైసయ్య, వశపాక మల్లయ్య, చిన్న యాకయ్యలతోపాటు సభ్యులను ఎన్నిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ మండల ఇన్‌చార్జ్ వశపాక కుమార్‌మాదిగ, బరిగెల బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

దౌలత్‌నగర్‌లో..

వరంగల్ (పర్వతగిరి): మండలంలోని దౌలత్‌నగర్ గ్రామంలో మిషన్ 50రోజుల గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నూతన గ్రామ కమిటీని జిల్లా ధర్మయ్య అధ్యక్షతన శుక్రవారం నియమించినట్లు ఎమ్మెస్పీ వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల ఇన్‌చార్జ్ మాసాని గోపాల్ తెలిపారు. ఎమ్మెస్పీ గ్రామ అధ్యక్షుడిగా ఎల్తూరి వీరన్న, ఉపాధ్యక్షుడిగా ఐలపాక రాజబాబు, కార్యదర్శిగా గాదరి ఉపస్వామి, సహాయ కార్యదర్శిగా పూలేపాక బాబు, సలహాదారులుగా ఐలపాక ఉప్పలయ్య, బర్ల యాకయ్య, బర్ల ప్రవీణ్, ఐలపాక మల్లయ్య, గాదరి శ్రీను, గాదరి అశోక్‌లను ఎన్నుకున్నారు.

'మన్‌కీ బాత్'ను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట: ఈ నెల 30 (ఆదివారం)న నిర్వహించనున్న మన్‌కీ బాత్ కార్యక్రమం 100వ ఎపిసోడ్‌కు చేరుకుంటుందని, ప్రజలు విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల మనోభావాల్లో ఉన్నటువంటి విషయాలను సూచనలుగా సలహాలుగా స్వీకరించి అందులోని ఉన్నతమైన ప్రజోప కరమైన అంశాలకు ప్రాధాన్యతనిచ్చారన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాయపురం కుమారస్వామి, గాడిపెల్లి రాజేశ్వర్‌రావు, తాళ్లపెల్లి కృష్ణమూర్తి, ఎలిశాల రాకేష్, మల్లెపాక అనిల్, మల్లెపాక దూడయ్య, సిద్దోజు సురేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌ను అందరికీ తెలిసే విధంగా కార్యక్రమాన్ని ప్రతి బూత్‌స్థాయిలో వీక్షించే విధంగా చూడాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

పరామర్శ

చెన్నారావుపేట: మండల కేంద్రానికి చెందిన పల్లకొండ మల్లయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. కాగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, ఏకలవ్య సంఘం బాధ్యులు పులిచేరు జంపయ్యతో పాటు పలువురు శుక్రవారం మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పల్లకొండ తిరుపతి, రాయపురి శ్రీను, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికే కొనుగోలు కేంద్రాలు


కొండూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

రాయపర్తి: రైతు సంక్షేమంకోసం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తుందని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఊకల్, కొండూరు, కొలన్‌పల్లి, కేశవాపురంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో, కొండాపురం, జగన్నాథపల్లి, కిష్టాపురం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధరను సద్వినియోగం చేసుకోవాలని దళారులను నమ్మి ధాన్యంను విక్రయించొద్దని మోసపోవద్దన్నారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్లు జక్కుల వెంకట్‌రెడ్డి, కుందూరు రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్లు వెంకటేశ్వర్లు, వెంకటాచారి, సర్పంచ్, ఎంపీటీసీలు కర్ర సరిత, గూడెల్లి శ్రీలత, కోదాటి దయాకర్‌రావు, హరినాథ్, సంకినేని ఉప్పలమ్మ, చిలుముల యాకమ్మ, పూస మధు, సాగర్ రెడ్డి, కొమ్ము రాజు, యాదగిరిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, యాకయ్య పాల్గొన్నారు.

కేంద్రాలను వినియోగించుకోవాలి

వరంగల్(పర్వతగిరి): రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలని ఎంపీపీ లూనావత్ కమలపంతులు, జెడ్పీటీసీ సింగ్‌లాల్ అన్నారు. ఈ మేరకు మండలంలోని తొమ్మిది గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో, గోరుగుట్టతండాలో నవజీవన్ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ చిన్నపాక శ్రీనివాస్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సర్వర్, ఏపీఎం కృష్ణమూర్తి, సీసీ కాంతయ్య, పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి, ఎంపీటీసీలు మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర, రంగు కుమార్, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, సోమేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మే డేను జయప్రదం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న యువరాజు

నర్సంపేట: మే1 కార్మిక దినోత్సవంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, హమాలీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి లక్ష్మీనారాయణ అన్నారు. ఈ మేరకు ఆల్ షాప్ గుమస్తాలు, ఐస్‌క్రీం వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కోసం జరిగిన పోరాటాలను స్మరించుకుంటూ కార్మిక వర్గ ఐక్యతను చాటే మేడే ఉత్సవాలను నర్సంపేట నియోజకవర్గంలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్‌షాప్ గుమస్తాల సంఘం అధ్యక్షుడు పాషా, కార్యదర్శి రాణి, నాయకులు మల్లారెడ్డి, ఐస్‌క్రీం వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చేరాలు, కార్యదర్శులు అన్నెబోయిన రాజు, పుష్ప, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

పంటలు సర్వే చేసి పరిహారం అందించాలి

చెన్నారావుపేట: వడగండ్ల వానతో నష్టపోయిన పంటలను పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి రైతులకు నష్టపరిహారం అందించాలని ఎంసీపీఐ(యూ) మండల నాయకులు జన్ను రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక వ్యవసాయ అధికారికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వర్షాలు పడి పంటలు నష్టపోయినప్పటికీ ఇప్పటి వరకు సర్వే చేపట్టలేదని, వెంటనే సర్వేలు చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొర్రి శ్రీను, వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, లచ్చునాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఏఈఓ సంపత్‌ను సస్పెండ్ చేయాలి...

నష్టపరిహారం చెక్కుల విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న అమీనాబాద్ ఏఈఓ సంపత్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. ఏఈఓగా పని చేస్తున్న సంపత్ పంట నష్టపోయిన వారికి కాకుండా పంటలు వేయని వారికి పరిహారం చెక్కులు అందించారని ఆరోపించారు. ప్రభుత్వం ఏఈఓపై చర్యలు తీసుకుని పంటలు నష్టపోయిన వారికి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


చెక్కులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

సంగెం: రైతుల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. 2022 జనవరిలో కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన గవిచర్ల క్లస్టర్‌లోని 64 మంది రైతులకు 28 హెక్టార్లకు రూ.2,49,341, కాపులకనిపర్తి క్లస్టర్‌లో రైతు వేదికల్లో ఆయా క్లస్టర్ గ్రామాల్లోని 78 మంది రైతులకు 22.12 హెక్టార్లకు రూ 2,07,093 చెక్కులను శుక్రవారం బాధిత రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తు ప్రభుత్వం అండగా నిలుస్తుదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దొనికెల రమాశ్రీనివాస్, పూలుగు సాగర్‌రెడ్డి, ఎంపీటీసీలు గూడ సంపత్‌రెడ్డి, సుతారి బాలకృష్ణ, నాయకులు కరుణాకర్, రామచంద్రారెడ్డి, దిలీప్‌రావు, ఏఓ చాట్ల యాకయ్య, ఏఈఓలు సాగర్, గీత, భారతి, గోవర్ధన్, భాస్కర్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్త ప్రభాకర్‌కు సన్మానం


ప్రభాకర్‌ను సన్మానిస్తున్న చైర్‌పర్సన్, తదితరులు

నర్సంపేట: బాల్య వివాహాల నిర్మూలన, బాలల అక్రమ రవాణా నిరోధం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూల, బాలల హక్కుల పరిరక్షణ, బాలల రక్షణ, సంరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న నర్సంపేట పట్టణానికి చెందిన సమాజ సేవకుడు, స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్‌ను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్, ఎఫ్ఎంఎం సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఎర్ర శ్రీకాంత్, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ బత్తుల కరుణ, ఛాయా సంస్థ నిర్వాహకులు కోట డేవిడ్‌లు పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ బాలలు దేవుడి ప్రతిరూపాలని, బాలలకు సేవలు అందించడం అదృష్టంగా భావించాలని తెలిపారు. అభం శుభం తెలియని బాలల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి


కంటి వెలుగును ప్రారంభిస్తున్న ఎంపీపీ కళావతి

సంగెం: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎంపీపీ కళావతి సూచించారు. మండలంలోని మొండ్రాయిలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి, మాట్లాడారు. ఆశా కార్యకర్త ఇంటింటికీ వచ్చి కంటి వెలుగు అహ్వాన పత్రిక అందిస్తారని ఆయా తేదీల్లో ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అవసరమైనవారు అద్దాలు, మందులు ఉచితంగా పొందాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ గూడ కుమారస్వామి, ఎంపీటీసీ కొనకటి రాణి మొగిళి, ఉప సర్పంచ్ పెండ్లి శారద, నాయకులు దేవేందర్, చంద్రమౌళి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థిక ఇబ్బందులు


బ్యాంకాక్‌లో మెడల్‌ను అందుకుంటున్న ప్రవీణ్(ఫైల్)

వర్ధన్నపేట: వర్ధన్నపేట పట్టణ పరిధిలోని డీసీ తండాకు చెందిన గిరిజన బాలుడు బానోతు ప్రవీణ్‌కుమార్ చిన్న వయస్సులో చోటే ఖాన్ కరాటేలో అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని పలు పోటీల్లో పథకాలు సాధించాడు. ఇటీవల బ్యాంకాక్, థాయిలాండ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే పోటీలకు ఎంపికయ్యాడు. పేదరికంలో ఉండడంతో దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఆర్థికంగా సాయమందిస్తే అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని దేశ కీర్తి ప్రతిష్ఠలను మరింత పెంచే అవకాశం ఉంది. తండ్రి బానోతు రమేష్ ఆటో డ్రైవర్, తల్లి బానోతు సుజాత వ్యవసాయ కూలీ.. రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు వారివి. దీంతో తమ కుమారుడు అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతుంటే తల్లిదండ్రులు సంతోషిస్తున్నారు అయినా ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో శిక్షణ పూర్తి స్థాయిలో ఇప్పించలేకపోతున్నారు. దాతలు సాయం చేయాలనుకుంటే బానోతు రమేష్, ఫోన్ నంబరు 80088 73019 ద్వారా అందజేయవచ్చు.

ఎంపీడీఓను కలిసిన కాంగ్రెస్ నాయకులు


ఎంపీడీఓను సన్మానిస్తున్న నాయకులు

సంగెం: ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్‌రావును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చొల్లేటి మాదవరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీఓకు పూల బొకే అందించి, శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవిచర్ల ఎంపీటీసీ గూడ సంపత్‌రెడ్డి, నాయకులు చిదురాల రాజు, జనగాం రమేష్, మెట్టుపల్లి రమేష్, ఆగపాటి రాజు, గోపతి రవి యాదవ్, నర్సింహనాయక్, బాషిపాక సదయ్య, అనుముల కుమారస్వామి, బాబు, చేరాలు, మధు, కుమార్, వనమారెడ్డి, భాస్కర్, సంపత్ ఉన్నారు.